## సర్వభూపాల వాహనంపై గోవిందుడు

శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని సర్వభూపాల వాహనంపై తిరువీధుల్లో ఊరేగించారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మంగళవారం సాయంత్రం స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవాలు కన్నులపండువగా జరిగాయి. బుధవారం శ్రీనివాసుడికి తిరుకల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శర్మ తెలిపారు. – బంజారాహిల్స్

## ఆర్టిజన్లను పర్మినెంట్ చేయాలి

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న సాంబశివరావు

హిమాయత్‌నగర్,అక్టోబర్8: రాష్ట్రంలోని విద్యుత్ రంగంలో పనిచేసే ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం హిమాయత్ నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో విద్యుత్ రంగ ఆర్టిజన్ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరంతరం వెలుగులు నింపుతున్న విద్యుత్ రంగ ఆర్టిజన్ కార్మికులకు ఏండ్ల తరబడి పదోన్నతులు లేకపోవడం, వేతనాలు పెంచకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఈ సంస్థలో పనిచేసే 19వేల మంది కార్మికులకు పదోన్నతులతో పాటు పర్మినెంట్ చేయాలన్నారు. ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడు విద్యాసాగర్ గిరి, రాష్ట్ర అధ్యక్షుడు యండీ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.బోస్, సంఘం నేతలు పాల్గొన్నారు.

## మాజీ వార్డు సభ్యుడు సతీశ్‌కుమార్ మృతి

మాజీ వార్డు సభ్యుడు గుండాడ సతీస్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ గంగని హరికృష్ణ, నాయకులు అజయ్‌బాబు తదితరులు ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించారు. మృతుడికి భార్య ఇద్దరు చిన్నారులు ఉన్నారు.

– బండ్లగూడ, అక్టోబర్ 8

# దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

బాబుల్‌రెడ్డినగర్‌లో ప్రతిష్ఠించిన దుర్గామాత పూజల్లో ఎమ్మెల్యే సబితారెడ్డి తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 8: ప్రజలు పండుగలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితారెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్‌లో నవదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత మహాచండీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్, మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే సబితారెడ్డి దుర్గామాత పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ నాయకులు డి.రమేశ్‌ముదిరాజ్, నోముల రాముయాదవ్, అక్కెం రఘుయాదవ్, రాజేశ్‌యాదవ్, లయన్ కార్తీక్‌ముదిరా, అరుణ్‌ముదిరాజ్, సురేశ్‌ముదిరాజ్, మైసిరెడ్డి, గంజి రాజు, కొం పల్లి జగదీశ్ పాల్గొన్నారు.

**మణికొండ :** మున్సిపాలిటీ పరిధిలోని శివాజీనగర్ కాలనీలో దుర్గాదేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాతకు పూజలు నిర్వహించారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పూజల్లో మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు బీరప్ప, మాజీ ఎంపీటీసీ రాఘవరెడ్డి, కౌన్సిలర్లు వందన, శ్వేత, లావణ్య, శైలజ, కోఆప్షన్ సభ్యులు సిద్ధప్ప, మాజీ సర్పంచ్ నరేశ్, రవికాంత్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు రాజేశ్, శివరాంరెడ్డి, అంబేద్కర్ సం ఘం అధ్యక్షుడు రమేశ్ పాల్గొన్నారు.

**బంజారాహిల్స్ :** శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా జూబ్లీహిల్స్‌లోని శ్రీ పెద్దమ్మతల్లి మంగళవారం శ్రీ రాజరాజేశ్వరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

అదేవిధంగా శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూజలకు మేడ్చల్ ఎమ్మెల్యే సీహెచ్.మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మంగళవారం విచ్చేశారు. వీరికి వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అనంతరం మర్రి రాజశేఖర్‌రెడ్డి కుమార్తె వివాహానికి రావాలంటూ ఆహ్వానపత్రికను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు అందజేశారు.

శ్రీనగర్ కాలనీలోని శ్రీ భ్రమరాంభదేవి ఆలయంలో అమ్మవారు మంగళవారం స్కందమాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌లోని పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన మహా చండీ యాగానికి టీపీసీసీ కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి హాజరై పూజలు నిర్వహించారు.

**మైలార్‌దేవ్‌పల్లి :** దేవీనవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలతో పాటు కుంకుమార్చనలు, హోమాలు, అన్నదానాలను నిర్వహిస్తున్నారు.

శ్రీ రాజరాజేశ్వరీదేవి అవతారంలో పెద్దమ్మతల్లి

శ్రీ స్కందమాత అలంకరణలో శ్రీనగర్ కాలనీ శ్రీ భ్రమరాంబ అమ్మవారు



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో కలిసి అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డి. రాజశేఖర్‌రెడ్డి

ఉప్పర్‌పల్లి హనుమాన్ దేవాలయంలో దుర్గామాత పూజల్లో యువకులు



మణికొండ : శివాజీనగర్‌లో దుర్గామాత పూజల్లో పాల్గొన్న మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి తదితరులు

ఇందిరానగర్‌లోని పోచమ్మ దేవాలయం చండీ యాగంలో పాల్గొన్న విజయారెడ్డి

## గండిపేట ఎంఈవో కార్యాలయం ప్రారంభం

కిస్మత్‌పూర్‌లో ఎంఈఓ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ, అక్టోబర్ 8 : గండిపేట ఎంఈఓ కార్యాలయాన్ని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కిస్మత్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేశారు. మంగళవారం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్థానిక మేయర్ లతాప్రేమ్‌గౌడ్, కార్పొరేటర్ నిఖిలసంగారెడ్డితో కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. గండిపేట మండలం పరిధిలో ఉన్న పాఠశాలకు ఇది ఎంతో దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విజయకుమార్, స్థానిక నాయకులు సురేశ్‌గౌడ్, పాపయ్య యాదవ్, హైదర్షాకోట్ మాజీ సర్పంచ్ క్రిష్ణారెడ్డి, జగదీశ్, అమీన్, ప్రేమ్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రెండ్‌కు తగ్గట్లు కోర్సులను ఎంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు

వెంగళరావునగర్, అక్టోబర్ 8 :ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు జరుగుతున్నాయని ట్రెండ్‌కు తగినట్లు సరైన కోర్సులను ఎంచుకొని ముందుకు సాగేవారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాజస్థాన్ ఉదయ్‌పూర్‌కు చెందిన సర్ పడంపట్ సింఘానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పృథ్వీ యాదవ్ అన్నారు. మంగళవారం అమీర్‌పేట ఎం.పి.ఎం.మాల్‌లో యూనివర్సిటీ సౌత్ ఇండియన్ రీజినల్ కార్యాలయాన్ని అడ్మిషన్స్ డైరెక్టర్ అలుగాని సంజీవతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదోతరగతి, ఇండర్మీడియట్లలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉత్తమమైన ఉపకార వేతనాలు అందించి విభిన్న రకాల కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. డేటా సైన్స్, ఇటీ, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులలో విద్యార్థులు చేరేందుకు ఎకువగా ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. కొన్ని కంపెనీలు ఉత్పత్తులకు సంబంధించిన కోర్సులను ప్రకటిస్తూ ఆ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు వారి సంస్థల్లోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తుండడం అభినందనీయమని అన్నారు. తమ విశ్వనిద్యాలయంలో వచ్చే విద్యా సంత్సరం నుంచి పెయింట్ టెక్నాలజీ ని పరిచయం చేస్తున్నట్టు వెల్లడించారు.

## ముగిసిన అవార్డుల ఎంపిక

ఎంపిక ప్రక్రియలోపాల్గొన్న శాస్త్రవేత్తలు

వ్యవసాయ యూనివర్సిటీ,అక్టోబర్ 8 : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణరాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాలలో పీహెచ్‌డీ,పీజీ విద్యార్థుల పరిశోధనా జాతీయ స్థాయి ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి ఏడాది భారత మృతిక శాస్త్రసంఘం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా జోనల్ , జాతీయ స్థాయి లో ఎంపిక చేసింది. ఇందుకు ఈప్రక్రియ నిర్వహించడానికి సీనియర్‌ప్రొఫెసర్, యూ నిట్ హెడ్, భారత మృతిక శాస్త్ర సంఘం అధ్యక్షురాలు డా జయశ్రీ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల (డా. పవన్ చంద్రారెడ్డి, విబీ కులిగోడ్, బెంగుళూర్‌కు చెందిన డా.శ్రీనివాసన్, కోయంబత్తూర్‌కు చెందిన డా బాలసుబ్ర మణ్యం)ల కమిటీ విద్యార్థులను ఎంపిక చేసింది. ఈ పరిశోధనా విద్యార్థులు రెండు తెలుగురాష్ట్రాలనుంచే కాకుండా, కేరళ, తమిళనాడు కు చెందిన వ్యవసాయ పీజీ, పీహెచ్‌డీ కి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభకనబర్చినవారి పేర్లు జోనల్, జాతీయ స్థాయిలో జరిగేసదస్సులో ప్రకటించి అవార్డులు అందజేస్తారు.

## సమాజానికి చందనాఖాన్ అందించిన సేవలు మరువలేనివి

హిమాయత్‌నగర్, అక్టోబర్ 8 : మాజీ ఐఏఎస్ అధికారిణి చందనాఖాన్ అందించిన సేవలు మరువలేనివని తెలంగాణ పర్యాటక కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.ఎస్.బోస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజ మౌళి అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మరణించిన చందనా ఖాన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ,నేతలు ఈ.టి.నరసింహ,పల్లె నరసింహ, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి నీమహిమలూ గౌరమ్మ చిత్రమై తోచునమ్మా

బండ్లగూడ,అక్టోబర్ 8: తెలంగాణ పోలీస్ అకాడమీలో మంగళవారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళా కానిస్టేబుళ్లతో కలిసి అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ బతుకమ్మ అడిపాడారు. ఈ సందర్భంగా ఆమె బతుకమ్మ గురించి వివరించారు. అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు నర్మద సునీతామోహన్ ఇతర ట్రైనీ సిబ్బంది పాల్గొన్నారు.

**వ్యవసాయ యూనివర్సిటీ :** ఏడవ రోజు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ పని ముట్లకుపూజలు చేయడంతో పాటు రకరకాల వంటకాలు చేసి అమ్మవారికి సమర్పించారు. వ్యవసాయ యూనివర్సిటీ ప్రధాన గేటు సమీపంలో అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఏఈఓ యాదయ్య, సత్యనారాయణ ఆధ్వర్యంలో వివిధ కాంట్రాక్టు ఉద్యోగ సంఘాల నేతలు, వారి కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి.

ఉద్యాన కళాశాలలో.. కొండాలక్ష్మణ్ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం రాజజేంద్రనగర్ కళాశాలలో అసోషియేట్ డీన్ డా.పి.ప్రశాంత్ ఆధ్వంలో మహిళలు పాల్గొని బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో డా.అనిత, డా.నాగహర్షిత, సతోషిణి, మమత, శ్రీరాములు, రజిత టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణ పోలీస్ అకాడమీలో మహిళాపోలీస్‌లతో కలిసి బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్, మహిళా కానిస్టేబుళ్లు తదితరులు

**హిమాయత్‌నగర్ :** సమ సమాజ స్థాపనతో పాటు వివక్షలేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జాతీయ నాయకురాలు డాక్టర్ బి.వి.విజయ లక్ష్మి పిలుపు నిచ్చారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లో బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ టీ నరసింహ, వి.ఎస్.బోస్, నగర కార్యదర్శి ఎస్.ఛాయదేవి, నేతలు పి.ప్రేంపావని, కమతం యాదగిరి పాల్గొన్నారు.

రాజజేంద్రనగర్‌లోని కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న ఉద్యాన వన కళాశాల మహిళా ఉద్యోగులు తదితరులు

హిమాయత్‌నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న సీపీఐ మహిళా నేతలు

## కార్మికుల బకాయిలు విడుదల చేయాలి

హిమాయత్‌నగర్, అక్టోబర్8 : మెడికల్ రంగంలోని ఎన్‌హెచ్ఎంస్కీంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఏండ్ల తరబడి పని చేసే కార్మికులకు బకాయి ఉన్న వేతనాలతో పాటు బేసిక్ వేతనాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ హెల్త్ మిషన్స్ స్కీం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్ లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు నిత్యం సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి చట్ట పరంగా అందాల్సిన ఫలాలు దక్క డం లేదని అన్నారు. ఈ కార్మికులకు జరుగుతున్న అన్యాయం, పలు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న జరిగే ఎన్‌హెచ్ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి రమారాజేశ్‌ఖన్నా, నేతలు బాల సుబ్రమణ్యం, బాబుయాదవ్, బి. జ్యోతి, డాక్టర్ శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

## టాయిలెట్లు తీశారు.. పైపులు మరిచారు

గత నెల 17న గణపతుల నిమజ్జనం సందర్భంగా నెక్లెస్‌రోడ్‌లోని పుట్‌పాత్‌పై జీహెచ్ఎంసీ తాత్కాలికంగా మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేసింది. నిమజ్జం ముగిసిన తరువాత టాయిలెట్లను తొలగించిన అధికారులు పైపులను మాత్రం పుట్‌పాత్‌పైనే వదిలేశారు. దీంతో నిత్యం నెక్లెస్‌రోడ్‌కు వచ్చే సందర్శకులు అధికారుల నిర్లక్ష్యవైఖరిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. – ఖైరతాబాద్

## ఇండ్లలోకి డ్రైనేజీ చేరుతున్నా పట్టించుకోరా?

● అధికారులపై కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి ఆగ్రహం

వేంకటేశ్వరనగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్, అక్టోబర్ 8: మీ నిర్లక్ష్యంతో ఇండ్లలోకి డ్రైనేజీ వచ్చి చేరుతున్నా పట్టించుకోరా.. మీకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేయాలి.. అంటూ వెంకటేశ్వరకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి జలమండలి అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరనగర్ కమ్యూనిటీహాల్ సమీపంలో మంగళవారం పర్యటించిన కవితారెడ్డికి స్థానికులు సమస్యలను ఏకరువు పెట్టారు. సీసీ రోడ్ల నిర్మాణం కోసం పనులు ప్రారంభించారని, అయితే సీవరేజీ లైన్లనుంచి వచ్చే మురుగు ఇండ్లలోకి చేరుతోందని, పలుమార్లు జలమండలి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించడం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో బంజారాహిల్స్ జలమండలి మేనేజర్ శివకుమార్‌పై కార్పొరేటర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రెండు రోజుల్లో పనులు పూర్తిచేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

నార్సింగి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ పోలీస్ వాలీబాట్ టోర్నమెంట్‌లో విజేతలతో నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తదితరులు

మణికొండ, అక్టోబర్ 8: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉన్నప్పుడు జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించగలరని నార్సింగి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు. సైబరాబాద్ సీపీ, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, నార్సింగి ఏసీపీ రమణాగౌడ్ ఆదేశాల మేరకు నార్సింగి పోలీసులు ఫ్రెండ్లీ పోలీస్ వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఇందులో ఖానాపూర్ నుంచి రెండు టీమ్‌లు, అజీజ్‌నగర్, వట్టినాగులపల్లి టీమ్‌లు పాల్గొన్నాయి. హోరాహోరీగా సాగిన ఈ టోర్నమెంట్‌లో అజీజ్‌నగర్ టీమ్ విజయం సాధించగా వట్టినాగులపల్లి టీమ్ రన్నరప్‌గా నిలిచింది. మొదటి బహుమతి రూ. 8 వేలు, రన్నర్ టీమ్‌కు రూ. 5వేలు, బెస్ట్ ప్లేయర్‌గా నిలిచిన శేఖర్‌కు రూ. 2వేల నగదు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్తమ శిక్షణ తీసుకొని లక్ష్యసాధనకు కష్టపడాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ సర్పంచ్ నర్సింహ, కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, యూత్ సభ్యులు హరికాంత్, బంటి తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు

ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడమే కాదు తాము వాహనదారుల సంరక్షణకు సైతం కృషి చేస్తామని నిరుపిస్తున్నారు రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌లు.ఆరంగర్ కూడలిలో రోడ్లకు గుంతలు పడి వాహనదారులు ప్రమాదాల భారీన పడుతున్నారు.అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ అడ్మిన్ ఎస్సై ప్రమీల తమ సిబ్బంది శ్రీనివాస్, చంద్రమౌళి, చిరంజీవిలతో కలిసి రెడిమిక్స్‌తో గుంతలను పూడ్చారు. దీంతో పోలీస్ ఉన్నతాధికారులతో పాటు స్థానికులు వారిని అభినందించారు. – బండ్లగూడ, అక్టోబర్ 8

## నిమ్స్ లైజనింగ్ అధికారిగా రాంబాబు

నిమ్స్ లైజనింగ్ అధికారిగా ఎ. రాంబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల రాంబాబు గ్రేడ్-1 ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన విషయం విదితమే.

– ఖైరతాబాద్, అక్టోబర్ 8